# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, ఏప్రిల్ 15, 2026 | సంపుటి - 20 | సంచిక 211 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## అంబేడ్కర్ కృషి అపూర్వం

### 135వ జయంతి సందర్భంగా అంబేడ్కర్‌కు మోడీ నివాళులు



న్యూఢిల్లీ : డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తిదాయక మని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. 2లో

# తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్ : దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరా టంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇద కదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేక పోతున్నారంటూ విమర్శించారు. 2లో



## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి

కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

ఖమ్మం : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. 2లో



2లో

### భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి

జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



2

### యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

లక్నో : ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా , ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?



2

లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా

ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు

ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా

రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

## సమ్మె యోచన విరమించండి

మా తలుపులు తెరిచే ఉన్నాయి

ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



హైదరాబాద్ : ఆర్టీసీ పరిరక్షణ – ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలం గాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తరువాయి 2లో

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



ఖమ్మం : దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి తరువాయి 2లో



## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం

భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు

అమరావతి : రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారం భించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. 2లో

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు



చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం

దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ : రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. తరువాయి 2లో



## సౌరశక్తితో విద్యుత్ ఆదా

ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది

స్పీకర్ అయ్యన్న పాత్రుడు

అనకాపల్లి : సౌర శక్తి ద్వారా విద్యుత్ సమ స్యను పరిష్కరించుకో గలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు 2లో

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధికి కృషి

ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి : జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ.. దేశం లోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పు కొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్ 2లో

# తెలంగాణలో దళితుల అభ్యున్నతికి పెద్దపీట

గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేద్కర్ కృషి

సిద్దిపేట : ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేద్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేద్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేద్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేద్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# సౌరశక్తితో విద్యుత్ ఆదా

చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా



గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సమ్మె యోచన విరమించండి

ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

న్యూఢిల్లీ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టి÷ చేయడానికి కీలక వేదికలుగా నిలవనున్నాయి. పరిశోధకులు, విద్యార్థులు, కంపెనీలు క్వాంటం టెక్నాలజీని వినియోగించుకునేలా వీటి ద్వారా అవకాశాలు విస్తరించనున్నాయి. క్వాంటం సైన్స్‌కు వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున ఈ ప్రాజెక్టను ప్రారంభించడం గర్వకారణమని సీఎం అన్నారు.

# జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో




అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# అంబేద్కర్ కృషి అపూర్వం

ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు. మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్రా ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

# యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

# బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

**కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక**

**నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్**

పాట్నా : బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహ్ కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహ్ వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహ్ కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు.

# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

**గణపతి, సంతోష్, రత్నాబాయి, వార్త శేఖర్**

**తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి**

హైదరాబాద్ : తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది. సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు.

# అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ కృషి మరవలేం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) : అణగారిన వర్గాల కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన కృషి మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ పాల్గొన్నారు.

# పదో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్**



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అభివృద్ధికి కృషిచేస్తానని కౌన్సిలర్లు ముద్దసాని సురేష్ తెలిపారు. మంగళవారం పదోవ వార్డు పరిధిలోని నాగువన్న గుడి సమీపంలో కెనాల్ లో గడ్డి, చెత్త పేరుకపోవడంతో నీరు మొత్తం వరి పంట పొలాలు, నాగువన్న గుడిలోకి రావడంతో వెంటనే స్పందించిన కౌన్సిలర్లు ముద్దసాని సురేష్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావన్, మున్సిపల్ కమీషనర్ సహాయంతో కెనాల్లోని చెత్తను తొలగించడంతో వరి పంట పొలాలు నష్ట జరగకుండా చర్యలు తీసుకున్నాడు. కౌన్సిలర్ ముద్దసాని సురేష్ ముందస్తు అలర్ట్ అయి తగు చర్యలు తీసుకోవడంతో వరిపంట వేసి రైతులు, వ్యవసాయ దారులు భారీనష్టం నుండి బయటపడ్డారు. దీంతో కౌన్సిర్ ముద్దసాని సురేష్ చేసిన సహాయ చర్యలకు రైతులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు తొర్రూరు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు




తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : వరంగల్--ఖమ్మం జాతీయ రహదారి వెంట తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తొర్రూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ మేరకు మంగళవారం తొర్రూర్ సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో నాంచారి మడూరు నుండి మాటేడు వరకు జాతీయ రహదారి ఇరువైపులా ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. ప్రత్యేకంగా రహదారి పక్కన ఉన్న ప్రమాదకర చెట్లను తొలగించడం, ఎత్తైన భూమిని చదును చేయించడం వంటి పనులను నిర్వహించడం జరిగింది. అలాగే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్న ప్రదేశాలలో హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి. రహదారి భద్రతకు తీసుకుంటున్న ఈ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

**అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక**

హైదరాబాద్,ఏప్రిల్14 : రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక**

**డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు కొత్త అవకాశాలు**

**టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి - ఉద్యోగాలకు మార్గం**

**వీ-హబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీ-హబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, వీ-హబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీ-హబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి సీఈఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీ-హబ్ పనిచేస్తుందని అన్నారు.గత రెండేళ్లుగా వీ-హబ్ సీఈవో సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు.టి-ఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలకు టి-ఫైబర్ చేరిందని, త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ఇవి విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పిల్లలు చిన్న వయసులోనే ఏఐ టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యం కాకపోవడంతో, ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. ఏ టి సి సెంటర్లు, టాస్క్ వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యంతోనే ప్రారంభించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాలంలో మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి సాధించామని, ఇప్పుడు అదే విధంగా కోటీశ్వరులుగా చేస్తామని అన్నారు. ఎస్ హెచ్ జి లకు ఇచ్చే బ్యాంక్ లింకేజ్ రుణాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వీ-హబ్ ద్వారా ఎస్ హెచ్ జి ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందని అన్నారు.లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీ-హబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించామని, గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలపై పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శించారు. సుమారు రూ.3100 కోట్ల పెండింగ్ బకాయిలను వదిలివేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎస్.హెచ్.జి లను బలోపేతం చేస్తూ బస్సులు, సోలార్ ప్లాంట్లు, కుట్టు యంత్రాలు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపార అవకాశాలను మహిళలకు కల్పిస్తోందన్నారు.మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ సరైన బ్రాండింగ్ లోపించిందని, ఆ లోటును వీ-హబ్ తీర్చగలదని పేర్కొన్నారు. పెండింగ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేసి, 2026 డిసెంబర్ నాటికి కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీ-హబ్ మహిళా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. రామగుండంలో జెన్కో కు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెడ్కర్

**-రామయ్య పల్లి లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**-మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్) : భారత రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ అందరికీ స్పూర్తిదాయకంమని మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రామయ్య పల్లి గ్రామంలో అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, సర్పంచ్ కన్నూరి రవీందర్ మాజీ సర్పంచ్ శంకేసి రవీందర్, మాజీ సర్పంచ్ దేవునూరి రజిత -శ్రీనివాస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బావు,రాయమల్లు మొగిలి నరేష్,ఆడపు రాజయ్య, కన్నూరి ఓదెలు, సదానందం, మహేందర్, కర్ణాకర్, సతీష్, అజయ్, శ్రీహరి, సంతోష్, కాటిపల్లి శంకర్, ఆరెల్లి మహేందర్ గౌడ్,మాటేటి శ్రీనివాస్,అంబేద్కర్ మేధావులు,గ్రామస్తులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : తొర్రూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను స్థాపించిన మహానేత అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.. అలాగే ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, విద్య మరియు చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, స్థానిక వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమన్న, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..

# ధర్మపురి పట్టణంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం



ధర్మపురి, ఎప్రిల్ 14, (ది క్రైమ్ న్యూస్) : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్సై జి.మహేష్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్. హెచ్-63 రోడ్డు మీద గల అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై జి. మహేష్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నడిపే ప్రతి ఒక్క వ్యక్తి హెల్మెట్, సీటు బెల్టు తప్పకుండా ధరించాలని నియమిత వేగాన్ని పాటిస్తూ వాహనాలు నడపాలని తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని దీనిని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పై నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ధర్మపురి ఎమ్మార్వో శ్రీనివాస్, పట్టణ ప్రజలు, పోలీసులు, పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బోగే సంజీవ్ కుమార్**



రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్) : రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బోగే సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మొదటగా అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నపూర్ గ్రామం నుండి సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కళావేన రవి, కందె లక్ష్మి -గట్టయ్య, కందె సాహితి- పోశం తదితరులను శాలువాలతో సత్కరించారు. అలాగే అన్నప్రసాద వితరణలో సహకరించిన కొవ్వూరి రాజేందర్ (డీఈ ఇరిగేషన్), ముదుసు పెద్దయ్య జూనియర్ అసిస్టెంట్ (మున్సిపల్ శాఖా ), పంజా సంజీవ్ కుమార్ (ఈపీ ఆపరేటర్), మన్నాల సంజీవ్ (ఎస్‌డిపీసి)లను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి

**టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఝాన్సీ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఆయా రంగాల్లో కృషిచేసిన పలువురికి హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు.హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన సాగుతోందని,ఇది దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వం అని పేర్కొన్నారు. విద్య ఒక్కటే పేదల బతుకులను మారుస్తుందని అంబేద్కర్ చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.దళిత, ఆదివాసీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచినట్లు వివరించారు.దళిత వర్గానికి చెందిన వ్యక్తికి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రిగా అవకాశం కల్పించడం ద్వారా, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ సేవలు ప్రశంసనీయమని, హక్కుల కోసం సంస్థ పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపెల్లి మహేష్. అశోక్ గౌడ్, డివిజన్ కమిటీ సభ్యులు కుమ్మరి రామ్మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,మండల ప్రెసిడెంట్ ఉమేష్,సతీష్,కుంభం మహేష్ గౌడ్,శ్రీనివాస్,మహంకాళి మల్లేష్, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

# ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ న ఎతన్యాహూ తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించుకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా…అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలిచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజువారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

# ‘జలసంధి’ ముట్టడి- శాంతికి గండి



ఇరాన్ అమెరికా చర్చలు విఫలం కావడంతో అనిశ్చితి మేఘాలు దట్టంగా కమ్ముకుంటున్నాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని బంధించకుండా అలాగే అణునిల్వలు, అణ్వాయుధ తయారీ వంటి అంతర్జాతీయ సమస్యలను ఈ ఒప్పందంలో ఇమడ్చకుండా మిగతా అంశాలపై చర్చలు సాగితేనే చిక్కులు వీడతాయన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. 197679 మధ్యకాలంలో అమెరికా మద్దతుతో షా పాలన బలంగా ఉన్నట్టు కనిపించినా, ప్రజల్లోని అసంతృప్తి 1979 లో అమెరికా మద్దతు గల ప్రభుత్వాన్ని పడగొట్టి ఇస్లామిక్ విప్లవానికి దారితీసింది. అప్పటినుంచి ఇరాన్‌కు అమెరికాకు మధ్య సన్నిహిత సంబంధాలు కానీ, చర్చలు కానీ జరగలేదు. మళ్లీ ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభం కావడం చారిత్రాత్మకమైన సంఘటన. మొదటిసారి ఈ రెండు దేశాల ముఖాముఖి ప్రత్యక్ష చర్చలు బెడిసికొట్టడం దుష్పరిణామానికి సంకేతమే. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అణ్వస్త్ర తయారీతోసహా అమెరికా షరతులేవీ ఇరాన్ ఒప్పుకోవడం లేదనీ విలేకరులకు వెల్లడించారు. ఒక్క సమావేశం తోనే ఒప్పందం ఎలా కుదురుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ విస్మయం ప్రకటిస్తోంది. అమెరికావి సాధ్యం కాని గొంతెమ్మ కోరికలని ఇరాన్ ప్రభుత్వ వార్తాపత్రిక వ్యాఖ్యానించింది. ఇరుదేశాలు యుద్ధ విరమణకు తాత్కాలికంగా నిర్ణయించడంతో కొన్నిరోజుల పాటు ఆర్థిక మార్కెట్లు పుంజుకోవడం కనిపించింది. ఇప్పుడు మళ్లీ అకస్మాత్తుగా పరిస్థితి సంక్షోభంలోకి జారుకునే ప్రమాదం ఏర్పడింది. హర్మూజ్ జలసంధిని ముట్టడించడం, నౌకారవాణాను అడ్డుకోవడం ప్రధాన సంక్షోభం అయినప్పటికీ దాన్ని నివారించకుండా కొనసాగితే ఇది ఎప్పుడు పరిష్కారమవుతుందో ఏ దేశం చెప్పలేకపోతోంది. అయితే ఇటు ఇరాన్, అటు అమెరికా ఈ రెండూ చర్చలు ముగిసిపోలేదన్న సంకేతాలు అందించడం ఆశలు చిగురిస్తున్నాయి. ఒప్పందం కుదర్చడంలో వాన్స్ వైఫల్యం చర్చలు ముగిసిపోయినట్టు కాదని ఇరాన్ అభిప్రాయపడుతోంది. అవయవదానంపై అపోహలు తొలగాలి రెండు దేశాల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చర్చలు కొనసాగుతాయని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. అయితే మళ్లీ చర్చలు ఎప్పుడు ప్రారంభమవుతాయో స్పష్టం చేయలేదు. రెండు దేశాలు చర్చలు సాగించడం తప్పనిసరి. అణుసంబంధిత అంశాలు క్లిష్టంగా ఉంటాయి కాబట్టి వాటిని ఇతర అంశాల నుండి వేరు చేసి సుదీర్ఘకాలం నిరంతర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయం వినబడుతోంది. అలాగే లెబనాన్‌పై బాంబు దాడులు కొనసాగించకుండా ఇజ్రాయెల్‌ను అమెరికా కట్టడిచేయడం తక్షణ అవసరం. బాంబు దాడులవల్ల హెజ్బొల్లా వర్గాలతో సంబంధం లేని అమాయక ప్రజలు వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. హర్మూజ్ జలసంధిని తన అధీనంలో బంధించకుండా, అలాగే రవాణా నౌకలపై టోల్ రుసుం విధించకుండా స్వేచ్ఛగా రవాణా జరిగేలా ఇరాన్ చొరవ చూపవలసిన అవసరం ఉంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణంకోసం కొన్ని నౌకలు ఇరాన్ అధికారులకు దాదాపు 2 మిలియన్ డాలర్లు (దాదాపు 16 నుంచి 17 కోట్ల రూపాయలు) చెల్లించినట్టు సమాచారం. ఇదే విధంగా ఇజ్రాయెల్ లేదా వారి మిత్రదేశాలతో సంబంధం లేని నౌకల రవాణాకు భద్రత కల్పించడానికి నెలవారీ 180 మిలియన్ డాలర్లు చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు వెల్లడించాయి. 1982 లో ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టం ఒప్పందాన్ని రూపొందించగా, ఇరాన్‌తో సహా 168 దేశాలు ఆమోదించాయి. అయితే ఇరాన్ ఆమోదించినప్పటికీ చట్టబద్ధంగా అమలులోకి తీసుకు రాలేదు. ఈ ఒప్పందం ప్రకారం ప్రపంచ మహా సముద్రాలు, వాటి వనరులపై ఆయా దేశాల హక్కులు, బాధ్యతలు నిర్ణయించబడ్డాయి. ఇప్పుడు హర్మూజ్ జలసంధిని ఇరాన్ కానీ, అమెరికా కానీ ముట్టడిస్తే ఐక్యరాజ్యసమితి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టే అవుతుంది. ఈ జలసంధిని మూసేయడం వల్ల అమెరికాకు ఎలాంటి నష్టం ఉండదని, ఈ జలసంధి ద్వారా అమెరికా సముద్ర వాణిజ్యం చాలా స్వల్పమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని కనుగొనండి రియల్ ఎస్టేట్ సేవలు ఆధ్యాత్మిక కంటెంట్ లైఫ్ స్టైల్ ఉత్పత్తులు ప్రగతి పథంలో ఇంటర్ విద్య కానీ జలసంధి ముట్టడి వల్ల చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా దేశాలే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఎందుకంటే ఈ దేశాలన్నీ 50% కన్నా ఎక్కువ శాతం ఇంధనాన్ని ఈ జలసంధిద్వారా దిగుమతి చేసుకుంటున్నాయి. అంతేకాదు అమెరికా మిత్రదేశాలు సౌదీఅరేబియా, కువాయిట్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల నుంచి కూడా చమురు ఎగుమతులకు ఆటంకం ఏర్పడుతుంది. ఇంతటి సంక్షోభాన్ని కూడా తమ దేశానికి లాభం తెచ్చే అవకాశంగా ట్రంప్ వినియోగించుకోవడం విచిత్రం. మా వద్ద చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, మా దేశానికి వచ్చి చమురును కొనుక్కుని వెళ్లండని ట్రంప్ పిలుపునిస్తున్నారు. సముద్రంలో మందుపాతరలు అమర్చి అంతర్జాతీయ వాణిజ్యానికి దారిఇవ్వకుండా ప్రపంచ దేశాలను ఇరాన్ దోపిడీ చేస్తోందని ట్రంప్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఈ బెదిరింపులకు అమెరికా లొంగిపోదని హెచ్చరిస్తున్నారు. ఇరాన్‌కు అనవసరంగా, అక్రమంగా టోల్ చెల్లించే ప్రతినౌకను క్షుణ్ణంగా తనిఖీ చేసి అడ్డగించాలని తన నావికా దళాన్ని ఆదేశించానని, అలా టోల్ చెల్లించే నౌకలకు దేనికీ నడిసముద్రంలో సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉండదని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా తన ఆధిపత్యాన్ని ఏ విధంగా ప్రదర్శిస్తోందో, ఇతర దేశాలతో దాని సంబంధాలు ఎలా మారుతున్నాయో సూచిస్తున్నాయి

# లౌకిక రాజ్యాంగానికి ముప్పు

**ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి**

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి**

విజయవాడ,ఏప్రిల్14 : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంఢ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

## ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

**దక్షిణాది ప్రభావం తగ్గడం ఖాయం సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్**

న్యూఢిల్లీ,ఏప్రిల్14 : మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్టంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు.

# నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

**అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు**

**యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి**

లక్నో,ఏప్రిల్14 : నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

# నైతికబలమే ఆత్మశక్తి

ప్రభువు చుట్టూ ప్రజలు తండోపతండాలుగా ఉండేవారు. ఆయన సన్నిధిలో ఆకలి నిద్రలు మరచి పులకించిపోయేవారు. ప్రభువు పలుకులే వారికి దివ్యౌషధాలు. అలాంటి వారిని అప్పుడప్పుడూ కొందరు అహంకారులు పట్టి పీడించేవారు. వారిపై దౌర్జన్యానికి పాల్పడేవారు. అయినా వారంతా మొక్కవోని ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ప్రభువు దగ్గరే అచంచలమైన దీపాల్లా వెలుగుతుండేవారు. వారిని చూసి జాలిపడిన ప్రభువు.. ‘ఆత్మవిషయమై దీనులైన మీరు ధన్యులుబీ పరలోకరాజ్యము మీదే’ అని ఊరట కలిగించేవారు. ప్రభువు కొండమీద కూర్చొని అలా పలుకుతుంటే, చిన్నగా జాలువారే అమృతధారలు వారిలో జీవం ఉప్పొంగించేవి. అలా ఆయన మాటలు దుఃఖపడే వారిని ఓదార్చేవి. నీతి కోసం నిలబడే నైతిక బలమే ఆత్మశక్తని, తృప్తినీ ఇస్తాయని ప్రభువు వారికి బోధిస్తుండేవారు. ప్రభువు బోధనలు ఆధ్యాత్మిక, భౌతిక, తాత్వికతకు మూలబీజాలుగా ఉండేవి. ఎందరెందరో బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు చిగురింపజేసేవి. బాధితుల మనసుకు సాంత్వన చేకూర్చేవి.



ఆధ్యాత్మికం

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

● రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు ● అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత ● యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు ● అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నివాళు లు అర్పించడం జరుగుతుందని అన్నారు.దస్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరపున మంజూరు చేస్తామని, ఈ



నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు :** స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని, కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ను కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష:** డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## హాలియా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు: రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు





**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో డ్రాఫ్టింగ్ కమిటీ ముసాయిదా అధ్యక్షుడిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు చేసిన సేవలను గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అని కొనియాడారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అర్రైవ్ -- అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాన్ని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సభ్యులుగా చేర్చుతూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కూడా చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్, 2వ వార్డ్ కౌన్సిలర్ సలహాదారు నకరికంటి సైదులు, 4వ వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను, 5వ వార్డ్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, 8వ వార్డ్ సలహాదారు మజార్ మోహినిద్దీన్, 10వ వార్డ్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, 12వ వార్డ్ సలహాదారు ఎడవల్లి రంజిత్, రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా విగ్రహాల స్థాపనకు శంకుస్థాపన





**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి గ్రామ ప్రజలు, యువజన సభ్యులు ఘన నివాళులు అర్పించారు. అలాగే గ్రామంలో అంబేద్కర్ మరియు బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహాల ఏర్పాటు కోసం గ్రామ పెద్దల సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి రియాజ్, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, ౼చీవీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఇతర గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా హాలియాలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం









**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా హాలియా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ప్రజల్లో చట్టపరమైన అవగాహన, క్రమశిక్షణ మరియు బాధ్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించగా, హాలియా సీఐ సతీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్, ఎస్సై సాయి ప్రశాంత్, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొని తమ సంతకాలను అందజేశారు. విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా "99 రోజుల యాక్షన్ ప్లాన్"ను ప్రారంభించారు. ఈ ప్రణాళికలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సంకల్పించారు.

## హాలియా మున్సిపాలిటీలో ఘనంగా అగ్నిమాపక సేవా వారోత్సవాల పోస్టర్ విడుదల



**నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాల సందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన పోస్టర్‌ను మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా విడుదల చేశారు. 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు సూచనలు: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గృహాలలో గ్యాస్ లీకేజీలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదం సంభవించిన వెంటనే 101 నంబర్‌కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అల్గునూరు సిఒఈలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**తిమ్మాపూర్, ఎప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో మంగళవారం బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ సిహెచ్.మాదవి పూలమాల వేసి నివాళులర్పించగా విద్యార్థుల పాటలు, ఉపన్యాసాలు కార్యక్రమాన్ని అలరించాయి. ఉపాద్యాయులు నిరంజని,సుమలత, అరుణ, శ్యామల, సురేష్ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్దిపల్లెలో ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహణ



**మంథని ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపల్లె గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేశారు. ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకమని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి బంగారు కళ్యాణి మహేష్, ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్, వార్డు సభ్యులు మాటేటి ఐశ్వర్య, కొలిపాక వెంకన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి జెంజర్ల అమల, ఆశా వర్కర్ శ్రీలత, అంగన్వాడి టీచర్, ఐకేపీ ఇన్‌చార్జి కవిత, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం గౌరవప్రద వాతావరణంలో జరిగింది.

## చలివేంద్రం ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):–** రామగిరి మండల పరిధిలోని సెంటేనరి కాలనీ టౌన్‌లో ధనలక్ష్మి టైర్ వర్క్స్ ఉ బ్యాటరీస్ పి. సమ్మయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీపాద రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ ఉ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొట్ల చంద్రయ్య , రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న , మాజీ ఎంపీపీ నీరజ తులసిరాం గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, నాగేపెల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

## ● రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** క్రమశిక్షణతో వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. జయంతి వేడుకలతోపాటు అరైవ్ అండ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న అరైవ్ అండ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం



ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేస్తూ మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తామని, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్.ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఐలాపూర్‌లో హైడ్రా చర్యలపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం

**పటాన్చెరు, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం ఐలాపూర్ గ్రామంలో హైడ్రా చేపట్టిన కూల్చివేత చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్‌కు చెందిన పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ భూమి పేరుతో అక్రమంగా కూల్చివేయడం అన్యాయమని అన్నారు. ఆ స్థలం 1954 నుంచే వారి పూర్వీకుల సొంతమని, భూ భారతి పోర్టల్ సహా అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన తెలిపారు. ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని విమర్శించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. మాణిక్ యాదవ్ కారును ధ్వంసం చేయడం, సిద్దు అనే వ్యక్తి జీవనాధారం అయిన ఆర్వో ప్లాంట్‌ను కూల్చివేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. అదే సర్వే నంబర్‌లో ఉన్న కొన్ని నిర్మాణాలను వదిలిపెట్టడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా, కూల్చివేతల సమయంలో అక్కడ నివసిస్తున్న కిరాయిదారులకు తమ సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకపోవడం అత్యంత అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇళ్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారని, ఇప్పటికే మందగమనం లో ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. నిజమైన ప్రభుత్వ భూములను గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తుంట అంజయ్య యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, నర్సింహ, అప్పల భాస్కర్, మాజీ సర్పంచ్ రాజు, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, బిజిలిపురం రాజు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద రాజు, శివ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# బలవన్మరణాలు బాధాకరం... యువత ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

## ● బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మనోవేదనకు గురై యువత ఆత్మహత్యల బాట పట్టడం సామాజిక ఆవేదనకు గురిచేస్తోందని, ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కావని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొమరే గ్రామంలో 28 ఏళ్ల యువకుడు,సిద్దిపేటలో ఎంబీబీఎస్ విద్యార్థిని వంటి ఎంతో మంది యువత చిన్న చిన్న సమస్యలకే బలవన్మరణాలకు పాల్పడటం అత్యంత బాధాకరమని అన్నారు. యువత ఇటువంటి విపత్కర నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తరహాలోనే ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సైకాలజిస్టుల ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించి యువతను మనోవేదన నుంచి బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా యువకులు ఒకరినొకరు కలుస్తూ తమ భావాలను పంచుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 9న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల పోరాటాలను గుర్తుచేస్తూ, మహిళల హక్కుల కోసం, ఆస్తి హక్కుల కోసం వారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట సర్పంచ్ మెడగొని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి, పాటు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రవణ్, వెంకటేష్, కిట్టు యాదవ్, రఘు, మీడియా ఇంచార్జ్ తదితర బీసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

## - అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఓదెల మండలం కొలనూరు గ్రామంలో తెలుగు ఇన్వెస్టర్ ఎస్ కే యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం,విద్య మరియు ప్రాథమిక హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.కేవలం విగ్రహాలను స్మరించుకోవడమే కాకుండా,ఆయన చూపిన బాటలో నడవడం మనందరి కనీస బాధ్యత అని ఉద్ఘాటించారు.నేటి యువత చదువు,క్రమశిక్షణ మరియు సామాజిక సమానత్వం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని వారు పిలుపునిచ్చారు.జై భీమ్ నినాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మాటూరి ఉపేందర్,పల్లె సుమన్,పల్లె సతీష్,బెజ్జాల రమేష్,చేనిగరపు నాగరాజు,తదితరులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకెళ్ళాలి: నల్లగొండ తిరుపతి గౌడ్



**మానకొండూర్, ఎప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వివిధ పార్టీల ప్రతినిధులు, నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. చెంజర్ల ప్రదాన కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.చిన్ననాటి నుండి చూసిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎస్సీ, బీసీ, మైనార్టీలందరికి రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు కల్పించిన గొప్ప యోధుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకెళ్ళాలని యువతకు తిరుపతి గౌడ్ సూచించారు.సంఘ గ్రామాధ్యక్షుడు సింగం నర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు సుధగోని వీరస్వామి గౌడ్, తిరుపతి గౌడ్, చంద్రయ్య గౌడ్ తదితరులు అంబెద్కర్ కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్14(ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు..

# మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్‌ను సన్మానించిన రామకృష్ణ కాలనీ బిజెపి నేతలు



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్14(ది క్రైమ్ న్యూస్):** తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన చింతం శ్రీనివాస్‌ను రామకృష్ణ కాలనీ గ్రామ బిజెపి నేతలు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, సిద్ధ చిరంజీవి తో పాటుగా సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి,దుర్గంటి శేఖర్ రెడ్డి, ఎడ్ల భూంరెడ్డి,వేల్పుల ఓదయ్య,సోన్నాకుల తాపాల్. శ్రీనివాస్, రాజు, తాళ్లపెల్లి మల్లయ్య,శాబోలు గణేష్, అలువాల లింగమూర్తి, భూతం దేవ్, బాలాజీ, తుర్పాటి శ్రీనివాస్, పోలవేణి ఓదెలు,బోళ్ల శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** నల్గొండ జిల్లా బుద్ధారం గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు దున్న లింగస్వామి, దున్న పవన్, బకరం పరమేష్, బైరగోని సతీష్, బకరం వంశీ, బకరం నవీన్, దున్న కృష్ణమూర్తి, తేజ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు కూడా ఈ వేడుకలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# కెల్లేడులో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు :భారీ రక్తదాన శిబిరం నిర్వహణ






**కరీంనగర్ టౌన్, ఏప్రిల్14(ది క్రైమ్ న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని, కెల్లేడు గ్రామ పాలక వర్గం ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ నవ భారత నిర్మాణానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దిక్సూచి వంటిదని కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని సామాజిక బాధ్యతగా, ప్రాణాపాయంలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ఈ "మెగా రక్తదాన శిబిరాన్ని" ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బాబాసాహెబ్ ఆశయ సాధనలో భాగంగా సామాజిక సేవ.ఈ రక్తదాన శిబిరంలో గ్రామ యువకులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పాలక వర్గం విజ్ఞప్తి చేస్తోంది. ఒకరి ప్రాణాన్ని కాపాడే రక్తదానంలో భాగస్వాములు కావడమే అంబేద్కర్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తదనంతరం పలువురు రక్తదానం చేసి వారి యొక్క ఉదార గుణాన్ని చాటుకున్నారు.రక్త దాతలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలాని తిరుమల శ్రీనివాస్, బొమ్మ సునిల్, మాతంగి సునిత శ్రీనివాస్, మాతంగి రాజు, మడ్డి వీరమల్లు, పంచాయితీ కార్యదర్శి తిరుమలేశ్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనుగడ ఉండదనే రాజ్యాంగం గురించి చెప్తలేరు...

● సమాజాన్ని వాడుకుని కోట్లు సంపాదిస్తున్న దుద్దిళ్ల కుటుంబం ● ఓటు వినియోగంలో విఫలం కావడంతో ఒక్క కుటుంబం రాజ్యమేలుతాంది ● మహనీయుల స్ఫూర్తితోనే ఆనాడు తెలంగాణ సాధించిన కేసీఆర్ ● దీక్ష విరమణలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** మహనీయుల చరిత్ర, రాజ్యాంగంలో పొందుపర్చిన అంశాలను ప్రజలకు అర్థం అయితే మనుగడ ఉండదనే ఆలోచనతోనే మూడు ఓట్లు ఉన్న కుటుంబం తెలివిగా ఈ సమాజాన్ని వాడుకుంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మర్రిపెల్లి సర్పంచ్ ఊర వెంకటేశ్వర్‌రావు నివాసంలో దీక్ష విరమణ చేసి సహపంక్తి బోజనాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 80శాతానికి పైబడి ఉన్న వర్గాలకు న్యాయం జరుగడం లేదని, మహనీయులు ఎవరో తెలియదు..రాజ్యంగంలో ఏముందో తెలియకపోవడం మూలంగానే అన్యాయానికి గురవుతున్నారని, అన్ని వర్గాల్లో చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతోనే మహనీయుల స్ఫూర్తి దీక్షను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతున్నడే గాని మంథని ఎమ్మెల్యే దాని ముఖం చూడడు చూపించే ప్రయత్నం చేయడన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం ఇస్తే వేలకోట్లు కూడబెట్టుకుంటున్నారన్నారు. మహనీయులు అర్థం అయిననాడే ఆకలి అంటే అర్థం అయిందని గౌరవం అంటే తెలుస్తదని, ఈ క్రమంలో పూలే జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ జయంతి వరకు బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీల చైతన్యం కోసం దీక్ష కొనసాగిస్తున్నట్లు వివరించారు. సామాజిక స్పృహ ఉన్నవాళ్లు రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్లు దీక్షకు మద్దతు తెలుపుతున్నారని, ఇంకా ఈ సమాజం అణగారే ఉండాలి అభివృద్ధి చెందవద్దననుకునే మంథని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు వ్యతిరేకిస్తరన్నారు. ఆనాడే అంబేద్కర్ గొప్పగా ఆలోచన చేసి రాజ్యాంగంలోఆర్టికల్ 03ను పొందుపర్చిందని, చిన్నరాష్ట్రాలు కావాలంటే పెద్ద రాష్ట్రాలు ఒప్పుకోరనే ఆలోచనతో పార్లమెంట్‌కు ఆ ఆధికారం ఇచ్చారని, ఈ క్రమంలో కేసీఆర్ మహనీయుల స్ఫూర్తితోనే తెలంగాణ సాధించారన్నారు. అంబేద్కర్ అందించిన ఓటును వినియోగంచుకోవడంలో మన వషయం అవుతున్నాం కనుకనే మూడు ఓట్లు ఉన్న కుటుంబం రాజ్యం ఏలుతోందన్నారు. పది సంవత్సరాల వరకు రిజర్వేషన్‌లు ఉండాలని తదనంతరం అందరూ సమానంగా ఎదగాలని అంబేద్కర్ కాంక్షిస్తే పాలించిన పాలకులు 78ఏండ్ల తర్వాత కూడా ఇంకా ఆకలితో అలమటిస్తూ రిజర్వేషన్‌లపై ఆధారపడి జీవిస్తున్న పరిస్థితులను చూసిన వెంకటేశ్వర్‌రావు ఖచ్చితంగా ఈ రాజ్యాంగం అర్థమై వర్ధల్లినప్పుడే అందరూ సమానమైతరని గొప్పగా ఆలోచన చేశారని, మీరంతా ఇంటికి రావాలే నేను బోజనం పెడుతానని మమ్మల్ని ఆహ్వానించారని ఆయన వివరించారు. నియోజకవర్గంలో మహనీయుల చరిత్ర అర్థం అయ్యే వరకు ప్రతి ఏటా దీక్షను కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

● జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు

● ఆర్.జీ-త్రీ ఏ.పి.ఏ జి.యం.లు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు





**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ-త్రీ ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముందు గల ప్రాంగణం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడని అన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్.టి.లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్, భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, అధికారులు ఐలయ్య, చంద్ర శేఖర్, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో చదువును ఆయుధంగా మార్చుకోవాలి

## - పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో చదువును ఆయుధంగా మార్చుకుని చైతన్యవంతులుగా ఎదగాలని, అలా ఎదిగినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించి నట్టవుతుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చెప్పారు. మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. చందానగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన పటిష్టమైన భారత రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపన, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన బాటలోనే యువత పయనించాలని పిలుపునిచ్చారు. పేదల పెన్నిధిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఇప్పటి సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందుతున్నాయంటే అది అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ఫలితమేనని తెలిపారు. ఆయన చూపిన దార్శనికతతోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక న్యాయం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి : రవికుమార్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని, యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మసీదు బండ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే నియోజకవర్గంలోని లింగంపల్లి, మసీదు బండ, గంగారం, మియాపూర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో కూడా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సామాజిక విప్లవకారుడు, ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు అని కొనియాడారు. దేశంలో ప్రతి సామాన్యుడికి ఓటు హక్కు, సమాన గౌరవం దక్కటానికి ఆయన రచించిన రాజ్యాంగమే కారణమని తెలిపారు. అంబేద్కర్ కార్మిక హక్కుల కోసం విశేషంగా కృషి చేశారని, పనిగంటలను 8 గంటలకు పరిమితం చేయడం, కనీస వేతనం, కార్మిక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలను తీసుకువచ్చారని గుర్తుచేశారు. మహిళ సాధికారత కోసం కూడా ఆయన చేసిన కృషి గొప్పదని, హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు కల్పించారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల సాధికారతకు అంబేద్కర్ చూపిన మార్గం స్ఫూర్తి

**- చిట్కుల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు - నీలం మధు ముదిరాజ్**



**పటాన్చెరు, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగంలో కీలక అంశాలను ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యే సమాజ అభివృద్ధికి మూలాధారం అని నమ్మి, ప్రజలు విద్యావంతులు కావాలని ప్రోత్సహించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతి ఒక్కరికీ అందేలా రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. కుల, మత భేదాలు లేకుండా సమ సమాజాన్ని నిర్మించాలని అంబేద్కర్ కలలుగన్నారని, ఆ దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన ఆశయాలను నేటితరం కొనసాగిస్తూ సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ నిర్మాతగా ప్రజల గుండెల్లో అంబేద్కర్ నిలిచే ఉంటాడు: తిప్పర్తి నిఖేష్



**గన్నేరువరం, ఎప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్135 జయంతి సందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు.పార్టీ మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ..... సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయానికి అంబేద్కర్ చేసిన అపారమైన కృషికి రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.దళితులు, మహిళలు, కార్మికుల హక్కులు, అంటరానితన నిర్మూలనకై అలుపెరుగని పోరాటం చేసి అన్ని వర్గాలకు సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించిన అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని యువతకు పిలుపునిచ్చారు.నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, విలాసారం రామచంద్రం, అరికాంతం అనిల్ రెడ్డి, బండి తిరుపతి,అటికం రామచంద్రం, భూమాడి సురేందర్ రెడ్డి, పుల్లెల రాము, వీరబోయిన వెంకటేష్, మచ్చ సాయి కృష్ణ. టేక్ అనిల్, సంధనవేణి ప్రశాంత్ యాదవ్, దొంగ్గల జగన్ గాలిపల్లి శంకర్ విలాసారం రామ్ రంగనావేణి కుమార్ రంగనవేణి రాయమల్లు బండి గంగ్గయ్య బుర్ర శ్రీను గాలిపల్లి సతీష్ తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది: మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** అంబేద్కర్ రచించిన పటిష్టమైన రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండ, సుభాష్ చంద్రబోస్ నగర్, మక్త మహబూబ్ పెట్ గ్రామాలలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు మర్రపు గంగాధర్ రావు, బండారు మోహన్ ముదిరాజ్, స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానుభావుడని అన్నారు. సమానత్వం కోసం, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి అపారమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం సభ్యులు, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీవాసులు, మక్త మహబూబ్ పెట్ గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసేడులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందకుంట, ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలం సిరిసేడు బస్టాండ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామల - కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల -కుమార్ మాట్లాడుతూ... అంబేద్కర్ దేశానికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని, ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయాలి

- క్రికెట్ పోటీలు నిర్వహించడం హర్షనీయం: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని ఏప్రిల్ 14: (ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను వెలికి తీయడం హర్షనీయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల స్టేడియంలో శ్రీపాదరావు స్మారక కమాన్ పూర్ లీగ్ (కేపీఎల్) పోటీలను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఇటీవల 8 జట్ల క్రీడాకారులను సయ్యద్ అన్వర్, అంబిరి శ్రీనివాస్, ఇనగంటి రామారావు, ముస్త్యాల దామోదర్, మెహరాజ్ ఖాన్, రెబల్ రాజ్ కుమార్, పీట్ల గోపాల్ ,కుక్క కుమార్ జట్ల యజమానులుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తాను బ్యాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నానని క్రీడలను ప్రోత్సహించడమే తమ ధ్యేయమని అన్నారు, కమాన్ పూర్ లో స్థల సేకరణ చేస్తే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని అన్నారు,. మనదేశంలో క్రికెట్ ప్రాచుర్యం పొందిందని చాలామంది భారతీయులు క్రికెట్ ను అభిమానిస్తారని పేర్కొన్నారు. 28 రోజులపాటు కమాన్ పూర్ మండల కేంద్రంలో కేపీఎల్ పోటీలతో యువతకు ఉచ్చాన్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, సర్పంచులు రంగు సత్యం ,షీలారపు మల్లయ్య, బంగారు కళ్యాణి ,పోనగంటి కుమార్, నాయకులు నాయకులు ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, పిల్లి శేఖర్, పిల్లి రాజు, కమ్మగొని చౌదరి, కటకం రవీందర్ చొప్పరి శేఖర్, గడ్డం శ్రీనివాస్, బాద్రాపు శంకర్, జంగేపల్లి శ్రీనివాస్(గేల్) బొజ్జ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల రాంచంద్రం గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**మంథని ఏప్రిల్ 14: (ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్ చిన్న కుమార్తె సుప్రజ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సుప్రజ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా నిలవాలని ఓదార్పు అందించారు. సుప్రజ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ కుటుంబంపై తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ అన్వర్,కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యానారాయణ గౌడ్, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్,సయ్యద్ ఇక్బాల్, గాండ్ల మోహన్, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం, యూసఫ్ లల్లు,స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.



## దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

- డా. బి.ఆర్. అంబేద్కర్ కి 135వ జయంతి వేడుకలు
- ఘన నివాళి అర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రామగిరి మండలం సెంటెనరీ కాలనీ టౌన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సెంటెనరీ కాలనీ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, టౌన్ నాయకులు కాటం సత్యం ఆధ్వర్యంలో జరిగింది.ఈ వేడుకలకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రామగిరి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి, టౌన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు సైతం హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొట్ట బాపన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తోట చంద్రయ్య ,మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, సర్పంచులు చిందం మహేష్, ఇల్లందుల సంజీవ్,మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, బుద్ధార్తి బుచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట రాజ్ కుమార్,రామగిరి మండలం మాజీ యూత్ అధ్యక్షులు దాసరి శివ, రామగురి మండలం మహిళా ఉప అధ్యక్షురాలు జాగారి రజిత, నాగేపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది,కల్వచర్ల గ్రామ శాఖ రేండ్ల కృష్ణమూర్తి, మాజీ ఉప సర్పంచ్ లు వేముల కనుకయ్య,అట్టే తిరుపతి రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు పెద్ది సమ్మయ్య, పీవీ గౌడ్ భక్తుల రమేష్,ఏఐటీయూసీ నాయకులు ఏంఆర్ సీ రెడ్డి, ఆర్ కే రమేష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## సమానత్వ దీప్తి... అంబేద్కర్ ఆశయాలే మన దారి

- పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా135వ జయంతి వేడుకలు
- అంబేద్కర్ ఆశయాల సమాజానికి మార్గదర్శకం
- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** సమాజంలో సమానత్వం, న్యాయం అనే పదాలకు ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, నాయకులు, అధికారులు భారీగా హాజరై పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు కాదు, సమాజ మార్పుకు అజరామరమైన దారిదీపమని పేర్కొన్నారు. అనగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అంబేద్కర్, వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి దేశ సేవలో నిమగ్నమయ్యారని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సమానత్వ సమాజం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. కార్యక్రమం సందర్భంగా సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గాన్ని కొనసాగించాలని పలువురు నాయకులు, ప్రజలు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కట్కూరి సందీప్ ప్రజల తరఫున ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## కమాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులు



**మంథని, ఏప్రిల్ 14, (ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా దేశానికి సమాన హక్కులు కల్పించిన మహానుభావుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ పంచాయతీ సెక్రటరీ తుడిచెర్ల రాము, వార్డు సభ్యులు మెరుగు కుమార్, పచ్చునూరి రాజు, సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీ (ఎంపీడీవో కార్యాలయం, కమాన్‌పూర్), గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం గౌరవప్రద వాతావరణంలో జరిగింది.

## పరగడుపున టమాటాలు తింటే ఇలా అవుతుందా..?

ఇంట్లో కూరగాయలు, పప్పు రుచిని పెంచడానికి ఉపయోగించే టమాటాలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. టమాటాలను తరచుగా కూరలు, సలాడ్‌లు, సూప్‌లు, చట్నీలలో ఉపయోగిస్తారు. టమాటాలు చర్మ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పనిచేస్తాయి. . టమాటా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. 1- బాగా పండిన టమాటాలను ఉదయం పూట నీళ్లు తాగకుండా ఖాళీ కడుపుతో తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. 2- రికెట్స్‌తో బాధపడుతున్న పిల్లలకు రోజూ ఒక గ్లాసు టమాటా రసం ఇవ్వాలి. దీంతో వారికి ఎంతో మేలు జరుగుతుంది. 3- టమాటా తినడం వల్ల పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతుంది. 4- బరువు తగ్గడానికి, మీరు టమాటాలు తినండి. మీరు టమాటాను సలాడ్‌లో కూడా చేర్చుకుని తినవచ్చు. లేదా 1-2 గ్లాసుల టమాటా రసం చేసుకుని కూడా తాగొచ్చు. 5- ఆర్థరైటిస్‌తో బాధపడేవారు టమాటా తినాలి. టమాటా జ్యూస్‌లో సెలెరీని కలిపి తాగడం సహాయపడుతుంది. 6- గర్భిణీలకు కూడా టమాటా మేలు చేస్తుంది. దీని కారణంగా శరీరానికి విటమిన్ సి లభిస్తుంది. గర్భధారణ సమయంలో శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 7- కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే ఖాళీ కడుపుతో టమాటా ఎండుమిర్చి కలిపి తింటే మంచిది. 8- రోజూ పచ్చి టమాటాలు తింటే ముఖం మెరుస్తుంది.

## విద్యతో తరాల మధ్య అంతరాలు తగ్గి సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది : కసిరెడ్డి భాస్కరరెడ్డి



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్య ద్వారా సమాజంలో అవగాహన పెరిగి, పోరాడే శక్తి వస్తుందని, దాంతో తరాల మధ్య అంతరాలు తగ్గి సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కసిరెడ్డి భాస్కరరెడ్డి చెప్పారు. మంగళవారం చందానగర్‌లో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజిత్ కుమార్ సేనాపతి, మాజీ కౌన్సిలర్లు రాఘవేంద్ర రావు, మంగళి వెంకట రమణయ్య, డివిజన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక గంగారం అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కసిరెడ్డి భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ, కుల వివక్ష, అసమానతలు పోవాలంటే అంబేద్కర్ చూపిన మార్గమే శాశ్వత పరిష్కారం అని పేర్కొన్నారు. చదువు, చదువు, చదువు... చదివించు అనే అంబేద్కర్ సందేశం ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, బోయిని మహేష్ కుమార్ యాదవ్, నాగం రాజశేఖర్, నూనె సురేందర్, వనమా శ్రీనివాస్ గుప్త, అమరేంద్ర ప్రతాప్ సింగ్, రాకేష్ దూబే, పగడాల వేణుగోపాల్, చంద్రకాంత్, వెంకటేశ్వర్లు, గొల్లపల్లి రాంరెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.ఐ

## ముజఫర్ అహ్మద్ నగర్‌లో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ముజఫర్ అహ్మద్ నగర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం బచ్చలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మోహన్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిరణ్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ ప్రభు, కాంగ్రెస్ నాయకులు గంగాధర్, ఎం సి పి ఐ రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్, యువ నాయకుడు తిరుపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## రత్నాపూర్‌లో బాబా సాహెబ్ జయంతి వేడుకలు

- సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు





**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, ఏ.ఎస్.ఐ ఈదునూరి.స్వామి,సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి.రమేష్, పున్నశీ మణితేజ, జుట్టు.యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్ బొంగురాల రవి, స్థానిక నాయకులు సుంకర విజయ్, భోగే.సతీష్, ఒర్రె సురేష్, ఇజ్జగిరి సంపత్, చెలుకల జవహర్,పొన్నం రాజేందర్ గౌడ్, రాయమల్లు,జీకేరాజ్, సూత్రం శ్రీధర్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# గూడెంలో జయంతి వేడుకలు - జీవన పాఠాలు

**● జాగృతి సభగా జయంతి వేడుకలు ● అంబేద్కర్ ఆశయాలతో పాటు ప్రాణాల రక్షణ కూడా ముఖ్యమే ● అరైవ్ - అలైవ్ పేరుతో సేఫ్టీ సందేశం - పొత్కపల్లి ఎస్సై డీకొండ రమేష్**

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామం మొత్తం అంబేద్కర్ నినాదాలతో మార్మోగి, విగ్రహానికి పూలమాలలు అర్పిస్తూ గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు. కానీ ఈ వేడుకలు కేవలం జయంతి పరిమితిలోనే ఆగిపోలేదు---జీవితాలను కాపాడే జాగృతి సభగా రూపాంతరం చెందాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొత్కపల్లి ఎస్సై డీకొండ రమేష్, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. బాబాసాహెబ్ కొందరి వాడు కాదు... అందరివాడు అంటూ సమానత్వ సందేశాన్ని బలంగా వినిపించారు. అదే వేదికపై పోలీసులు చేపడుతున్న అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ట్రాఫిక్ నియమాలు పాటించడం జీవన రక్షణకు మూలం అని చెప్పారు. హెల్మెట్ వేసుకుంటే హెయిర్ స్టైల్ మారుతుంది... కానీ వేయకపోతే జీవితమే ముగుస్తుంది, అనే ఒక్క మాటతోనే ప్రజలను కుదిపేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉండాలని, తనిఖీల సమయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలంటే చట్టాన్ని గౌరవించాలన్నారు. మీ దగ్గర పత్రాలు సరిగ్గా ఉంటేనే నిజమైన ధైర్యం వస్తుంది... మీలో ఆ ధైర్యం ఎంతమందికి ఉంది? అంటూ నేరుగా



ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదం ఒక్కరి ప్రాణం తీస్తే... ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని భావోద్వేగంగా వివరించిన ఎస్సై రమేష్, ప్రతి డ్రైవర్ తన కుటుంబ భవిష్యత్తు గురించి ఆలోచించి జాగ్రత్తగా వాహనం నడపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరితో రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించడంతో పాటు సేఫ్టీ సందేశాన్ని స్వీకరించారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తాం

**● అంబేద్కర్ అమూల్యమైన సూక్తులతో మహనీయుడిని స్మరించుకుందాం ● డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** మంథని పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులను తెలియజేప్పాలని అన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన



విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని, అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించి నటువంటి వారు అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతినిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు. గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం, మంథని పట్టణంలో





బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోటీ పరీక్షలకు సమర్థమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**● మంథని మున్సిపల్ పరిధిలోలో ఎంపీపీఎస్, జేబీఎస్ పాఠశాల ప్రారంభించిన మంత్రి ● రూ.32 లక్షలతో నిర్మిత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి ● ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం: మంత్రి శ్రీధర్ బాబు**





**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంపీపీఎస్, జేబీఎస్ మంథని పాఠశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి,పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. విద్య వైద్యం ఆరోగ్యపరంగా పేద ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- రామగిరి మండలంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బిజెపి నాయకులు మహనీయునికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన అంబేద్కర్, ఎన్నో సామాజిక అవమానాలను ఎదుర్కొని, అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, అణగారిన వర్గాల కోసం పోరాడారాని స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం రాసి, చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించారని.కులరహిత, సమానత్వ సమాజ స్థాపన కోసం ఆయన కృషి చేశారు. విద్యను ఆయుధంగా మార్చుకోవాలని ఆయన యువతకు సందేశమిచ్చారన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిజం చేయడం, అంటే సామాజిక న్యాయాన్ని పాటించడం, మన బాధ్యతఅని తెలియజేసారు. అనంతరం జై భీమ్! అంటూ నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ ఇరుగురాల సంపత్, కార్యదర్శి కొత్త కమలాకర్, మహిళా అధ్యక్షురాలు రోడ్డ వరలక్ష్మి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు మైదాపు సందీప్, ఎస్సీ మోర్చా నాయకులు రసూరి అరుణ్ కుమార్ తదితరులు పాలుగోన్నారు.

# “జ్ఞానదినోత్సవం”గా జరుపుకునే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

**- పన్నూర్‌లో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ...! - సర్పంచ్ చిందం మహేష్**



**రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ లో స్థానిక సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతినీ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ (1891-1956) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త, ఆర్థికవేత్త, స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయశాఖ మంత్రి. ఏప్రిల్ 14, 1891న జన్మించిన ఆయన, దళితులు మహిళల హక్కుల కోసం పోరాడుతూ, అంటరానితనాన్ని నిర్మూలించడానికి జీవితాన్ని అంకితం చేశారు. “జ్ఞానదినోత్సవం”గా జరుపుకునే ఆయన జయంతి (ఏప్రిల్ 14) దేశవ్యాప్తంగా స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి ఎం. సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భూక్యా ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, కుంట విజయ్ కుమార్, మొతుకూరి స్వప్న, ఎండీ నూర్జహాన్, నాగుల రమాదేవి, గౌడ వైష్ణవి, కలువల రఘుపతి, ఈ పంచాయతీ ఆపరేటర్ బోడ వెంకటేష్,గ్రామస్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకై జీవితాన్ని అంకితమిచ్చిన మహనీయుడు అంబేద్కర్: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఎప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మంగళవారం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ఎస్సీఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం అమలు చేస్తున్న పథకాలు అంబేద్కర్ కలల సాకారానికేనన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో టీపీసీసీ ఎస్సీ సెల్ ద్వారా ప్రతి దళిత యువతి, యువకులకు విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కల్పించాలనే లక్ష్యాన్ని తాను పెట్టుకున్నట్టు తెలిపారు. అంబేద్కర్ జయంతి వేడుకలో టి పిసిసి సెల్ అధ్యక్షుడిగా వేదికపై నిలబడి మాట్లాడడం తన జీవితంలో గర్వించదగ్గ ఆనందంగా ఉందని,దేశానికి సమతా, స్వాతంత్ర్యం, సమానత్వం అనే మూడు స్తంభాలను నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఆ కాలంలోనే లండన్, అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించి, డాక్టరేట్ పొందిన మొదటి దళితుడైనా తన జీవితాన్ని అణగారిన వర్గాల కోసం అంకితమిచ్చి, ప్రపంచంలోనే అత్యంత ప్రగతిశీలమైనదిగా గుర్తింపు పొందిన బారత రాజ్యాంగంలో సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, అనే మూడు ఆదర్శాలను స్పష్టంగా అంబేద్కర్ నిర్దేశించారని తెలిపారు.విద్య అనే ఆయుధంతో ప్రతి దళితుడికి, బహుజనుడికి అంబేద్కర్ మార్గం చూపారని, కులాలు, మతాలు లేని సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని సూచిస్తూ ప్రతి దళిత బిడ్డ చదువుకుని, ఉద్యోగం చేసి, నాయకుడయ్యేలా ఈ జయంతి ప్రతిజ్ఞగా మారాలన్నారు.

# పెద్దంపల్లెలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

**- మాదిగ హక్కుల దండోరా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్**



**జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్):** పెద్దంపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఏప్రిల్ 14 సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. యువత అంబేద్కర్ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని అలాగే అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు ముందడుగు వేయాలని అణగారిన వర్గాల అభ్యున్నతికై ఆయన చేసిన పోరాటం వర్ణనాతీతమణి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా ( ఎంహెచ్డి)హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్ ,దొడ్డే దిలీప్, చిరంజీవి, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి



# ఇలా కాపాడుకోండి

సాధారణంగానే మహిళల్లో పోషకాహార లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అది ఎప్పుడూ వివిధరకాల సమస్యలకు కారణమవుతూనే ఉంటుంది. పోషకాల్లో ఒక్కో విటమిన్ ఒక్కో అవయవానికి మేలు చేస్తుంది. అందువల్ల అన్ని పోషకాలు మనిషికి అవసరమే. దాంట్లో విటమిన్-డి అనేది ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. విటమిన్-డి లోపిస్తే ఎముకలు బలహీనపడి 'ఆస్టియోమలాషియా' సమస్య వస్తుంది. అంతేకాదు, ఇది ఇలాగే కొనసాగితే దీర్ఘకాలంలో ఆస్టియోపొరోసిస్ సమస్యకు దారితీసి.. ఎముకలు గుల్లబారుతాయి. చిన్న గాయం కావడంతోనే విరిగిపోతుంటాయి. ఈ సమస్యలు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, విటమిన్-డి లోపం వల్ల మహిళల్లో తీవ్రమైన సమస్యలు వస్తాయట. నడి వయసు దాటిన మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ హార్మోన్ తక్కువగా ఉంటుంది. ఫలితంగా ఎముకలు పటుత్వం కోల్పోతూ ఉంటాయి. ఇదే కాకుండా జీవనశైలిలో మార్పుల వల్ల కూడా మహిళల్లో విటమిన్-డి లోపిస్తుంది. ఫలితంగా అలసట, కండరాల బలహీనత, ఎముకల్లో నొప్పి (ముఖ్యంగా నడుము, కాళ్లు), డిప్రెషన్, రోగనిరోధక శక్తి తగ్గి తరచూ జలుబు, జ్వరం రావడం, జుట్టు రాలడం, గాయాలు త్వరగా తగ్గకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. విటమిన్-డి లోపించకూడదు అంటే.. ప్రతిరోజూ ఉదయం కొంతసేపు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. రోజూ కాకపోయినా రెండు రోజులకు ఒకసారి 15-30 నిమిషాలు సూర్యోదయం వేళ ఎండలో కూర్చుంటే మంచిది. అలాగే తినే ఆహారంలో విటమిన్-డి ఉండే ఫ్యాటీ ఫిష్ (సాల్మన్), గుడ్డు పచ్చసొన, ఫోర్టిఫైడ్ పాలు, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. యూవీ కిరణాలు పడేచోట సాగు చేసిన పుట్టగొడుగుల్లో కూడా విటమిన్-డి ఉంటుంది. వీటితో పాటు 50 ఏళ్లు దాటిన మహిళలు వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవాలి. వీటితో పాటు క్యాల్షియం పుష్కలంగా ఉండే ఆహారం తీసుకుంటూ, బరువులతో కూడిన వ్యాయామం చేయడం ద్వారా విటమిన్-డి లోపాన్ని ఎదుర్కోవచ్చు.




# ఈ ఆసనాలతో డయాబెటిస్ ముప్పు దూరం - ఎన్నో ఫలితాలు..!!





యోగా. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుంది. దీర్ఘ కాలిక రోగాలకు పరిష్కారం చూపుతోంది. నిత్యం యోగా చేయటం ద్వారా షుగరు వంటి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఒకసారి వచ్చిందంటే నయమయ్యేది కాదు. డయాబెటిస్ కు యోగా ఎంతగానో తోడ్పడుతున్నట్లు రిసెర్చ్ లు వెల్లడించాయి. యోగాలోని ఆసనాలతో షుగరు తో పాటుగా అనారోగ్య సమస్యలు ఎన్నో దూరం అవుతాయి. డయాబెటిస్ రావటానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో మానసిక ఒత్తిడీ ప్రధాన కారణంగా ఉంది దీంతో సింపథెటిక్ నాడీ వ్యవస్థ, అడ్రినల్ గ్రంథి ఉత్తేజితమై రక్తంలోకి గ్లూకోజు ఎక్కువగా విడుదలవుతుందని, కణాల్లోకి గ్లూకోజు వెళ్లేలా చేసే ఇన్సులిన్ హార్మోన్ పనితీరు అస్తవ్యస్తం గా మారుతుంది. ఈ క్రమంలో క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆసనాలతో కండరాలకు రక్త సరఫరా పెరుగుతుందని, అంతేకాకుండా ఇన్సులిన్ గ్రాహకాల వ్యక్తీకరణ ఇనుమడించటం వల్ల గ్లూకోజును బాగా స్వీకరిస్తాయి. ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో మానసిక ప్రశాంతత చేకూరుతుంది. యోగాలో ధ్యానంతో పాటుగా ఎన్నో రకాల ఆసనాలు శరీరానికి మేలు చేస్తాయి. యోగాలో వేసే త్రికోణాసనం షుగరు వ్యాధి గ్రస్తులకు ప్రయోజన కరంగా ఉంటుంది. అదే విధంగా చక్రాసనం ఆరు సార్లు చేయటం ద్వారా మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. పది నిమిషాల పాటు శవాసనం అవసరం. ఇందులో ప్రశాంతంగా వెల్లకిలా పడుకోవాలి. కళ్లు మూసుకొని పాదాల దగ్గర నుంచి తల వరకూ ఒక్కో అవయవం మీద దృష్టి సారిస్తూ అవన్నీ బాగా విశ్రాంతి పొందుతున్నట్లు భావించాలి. ఇక.. సూర్య నమస్కారాలు 12 దశల్లో చేయాలి. సూర్య నమస్కారాల్లో ప్రణామ, హస్తోత్థావ, హస్తపాద, అశ్వసంచాలన, దండ, అష్టాంగ నమస్కార, భుజంగ, అదోముఖస్వాన, అశ్వ సంచాలన, హస్తపాద, హస్తోత్థావ, ప్రణామ ఆసనాలను ఒక క్రమపద్ధతిలో చేయాలి. అర్ధమత్స్యేంద్రాసనం, పవన ముక్తాసనం, భుజంగాసనం, పాదచక్రాసనం, ధనురాసం వంటివి చేయటం ద్వారా శరీరానికి ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయి. ఇక 5 సార్లు భస్త్రిక చేయాలి. ఇందులో నాలుగు సార్లు శ్వాసను వీలైనంత వేగంగా తీసుకొని, వదిలిపెట్టాలి. ఆ తర్వాత ఒకసారి గాఢంగా శ్వాస తీసుకొని, నెమ్మదిగా వదలాలి. ఇలా ప్రతీ ఆసనం.. భంగిమ శరీరంలో ఒక్కో అవయవానికి మేలు చేస్తుంది.

## రోజూ అసలు ఎన్ని జామకాయలను తినాలి..?

# వీటి వల్ల కలిగే లాభాలు ఏమిటి..?



జామకాయలు అంటే చాలా మంది ఇష్టంగానే తింటారు. కొందరు జామకాయలను తింటే కొందరు జామ పండ్లను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. జామకాయలు కొద్దిగా దోరగా, పులుపు, తీపి రుచుల కలయికలో ఉంటాయి. జామ పండ్లు తియ్యగా ఉంటాయి. జామ కాయలను లేదా పండ్లను వేటిని తిన్నా ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. జామకాయలను తినడం వల్ల లాభాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ రోజుకు ఎంత మోతాదులో వీటిని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. 100 గ్రాముల జామ కాయలు లేదా పండ్లను రోజూ తినవచ్చు. అంతకు మించితే జీర్ణ సమస్యలు వస్తాయి. ఇక జామకాయలను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. అనేక పోషకాలు మన శరీరానికి లభిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి.. జామకాయలు లేదా పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే పోషకాహార లోపం తగ్గుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తుంది. రోగాలు రాకుండా చూస్తుంది. జామ పండ్లను తినడం వల్ల ఫైబర్ అధికంగా లభిస్తుంది. దీని వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. షుగర్ ఉన్నవారికి జామ కాయలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ఈ కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. అందువల్ల జామకాయలను తరచూ తింటుంటే డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి.. జామకాయల్లో పొటాషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే చర్మం సంరక్షించబడుతుంది. సూర్యకాంతి నుంచి చర్మం సురక్షితంగా ఉంటుంది. ఆక్సీకిరణ ఒత్తిడి తగ్గిపోతుంది. ఫలితంగా వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం యవ్వనంగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. జామకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ కాయలను తింటే గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. రోగ నిరోధక వ్యవస్థకు.. జామకాయలను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జామకాయలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. జామ కాయల్లో తెలుపు, పింక్ రంగులో ఉండే కాయలు ఉంటాయి. అయితే పింక్ రంగులో ఉండే కాయలను తింటే విటమిన్ ఎ అధికంగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా జామ కాయలు లేదా పండ్లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మార్కెట్

## బ్యాంకులకు ఆ స్వేచ్ఛ ఉన్నది

### కనీస నగదు నిల్వల పెంపుపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

గోజారియా(గుజరాత్) : బ్యాంకు ఖాతాల్లో కనీస నగదు నిల్వలపై రిజర్వు బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని, దీనిపై రిజర్వు బ్యాంక్ నియంత్రణ ఏదీ ఉండదని స్పష్టంచేశారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేల వరకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న ప్రస్తుత తరుణంలో ఆయన పై విధంగా స్పందించారు. కనీస బ్యాలెన్స్ ఎంత ఉండాలనే నిర్ణయం ఆర్బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10 వేలు, మరికొన్ని బ్యాంకులు రూ.2 వేలుగా నిర్ణయిస్తుంటాయి. ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ తన పొదుపు ఖాతాల్లో నగదు నిల్వలను ఐదింతలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో రూ.10 వేలుగా ఉన్న కనీస నగదు నిల్వలను రూ.50 వేలకు పెంచింది. కానీ, కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు కనీస నగదు నిల్వలపై పరిమితులను ఎత్తివేశాయి. యువతకు డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత చాలా కీలకమన్నారు. మునుపు చదువుకోకపోతే అభివృద్ధి చెందరని చెప్పేవారు.. కానీ నేటి యుగంలో డిజిటల్ అక్షరాస్యత విషయంలోనూ ఇదే పరిస్థితి అన్నారు.



## అమెరికా-చైనా మధ్య ట్రేడ్ డీల్‌కు మరో 90 రోజులు విరామం




రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీస్థాయిలో ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, రష్యా చమురు కొనుగోలు చేస్తున్న చైనా విషయంలో మాత్రం ట్రంప్ భిన్నవైఖరితో ముందుకెళ్తున్నారు. డ్రాగన్‌పై ఎలాంటి టారిఫ్‌లు బాదడం లేదు. తొలుత చైనాపై భారీగా టారిఫ్‌ల బాంబ్ పేల్చిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇప్పుడు చైనాతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వాణిజ్య ఒప్పందం చర్చల గడువును పొడిగించినట్లు చైనా కూడా తన అధికారిక మీడియాలో పేర్కొంది. రెండు దేశాలూ ఇటీవలే పోటాపోటీగా సుంకాలు విధించుకున్న విషయం తెలిసిందే. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ట్రంప్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ ఏడాది మేలో అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా తగ్గించేందుకు ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ఒప్పందం మంగళవారం అర్ధరాత్రితో ముగియనుంది. దీంతో ట్రంప్ తాజాగా డ్రాగన్‌తో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై ప్రతీకార సుంకాలు విధించాలా? వద్దా? అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్? పేర్కొన్నారు. ఎందుకంటే, రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంతో సంబంధం లేని, అనేక అంశాలు అమెరికా-చైనా సంబంధాలను ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.

## భారీగా తగ్గిన పుత్తడి..

## రూ.900 దిగిన తులం ధర



న్యూఢిల్లీ, ఆగస్టు 11 : రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు భారీగా పడిపోవడంతో దేశీయంగా తులం ధర రూ.900 దిగొచ్చింది. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల ధర రూ.1,02,520కి దిగొచ్చింది. రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తగ్గుముఖం పట్టడం, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో ధరలు తగ్గుముఖం పట్టాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన తులం ధర రూ.900 తగ్గి రూ.1,02,100గా నమోదైంది. గడిచిన ఐదు సెషన్లలో పుత్తడి ధర రూ.5,800 ఎగబాకిన విషయం తెలిసిందే. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ కలిగిన తులం బంగారం ధర రూ.760 తగ్గి రూ.1,02,280కి పరిమితమైంది. అంతకుముందు ఇది రూ.1,03,040గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ ధర కూడా రూ.700 దిగొచ్చి రూ.1,02,280గా నమోదైంది. రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంపై ఒక కొలిక్కి వచ్చే అవకాశాలుండటంతో గ్లోబల్ మార్కెట్లో పుత్తడి ధరలు భారీగా తగ్గాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. పసిడితోపాటు వెండి ధరలు భారీగా తగ్గాయి. కిలో వెండి రూ.1,000 తగ్గి రూ.1,14,000గా నమోదయ్యాయి.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



ధర్మపురి, ఏప్రిల్ 14, (ది క్రైమ్ న్యూస్) : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్ని అంబేద్కర్ సంఘం నాయకులతో కలిసి వివిధ పార్టీ ల నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మీ వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతిని గౌరవిస్తూ ఆయన ఆశయాలను స్మరిస్తూ గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జీవితంలో ముడిపడి ఉన్న ఐదు కీలక ప్రదేశాలను పంచ తీర్థాలు గ అభివృద్ధి చేయడం, స్మారక చిహ్నాల నిర్మాణం మరియు దేశవ్యాప్తంగా ఆయన జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆయనకు సేవాస్మరణలు గుర్తుచేయకున్నట్లు ఉంటుందని తెలిపారు. దేశంలో అంబేద్కర్ ని కేవలం దళితుల నాయకుడిగా కాకుండా దేశ నిర్మాతగా దేశభక్తునిగా శ్రీస్తూ, గౌరవిస్తూ వస్తున్నామని వారు స్పష్టంచేశారు. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు ప్రదేశాలు మహూ, లండన్, నాగపూర్, ఢిల్లీ, ముంబై, తీర్థయాత్ర స్థలాలను అభివృద్ధి చెందాయని 2021 లో అక్టోలో భారతరత్న డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ స్మారక మరియు సంస్కృతిక కేంద్రం నిర్మాణానికి పునాది వేయడం లాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. 2017 లో ఢిల్లీలోని నేషనల్ మెమోరియల్ ప్రారంభించడం ద్వారా ఆయన ప్రతిమలకు నివాసాలకు గౌరవం పెంచిందని, అంబేద్కర్ కి భారతరత్న అవార్డును మంజూరు చేసిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి వి. పి .సింగ్ హయంలో లభించిందని తెలిపారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి జాతీయస్థాయిలో చర్చలు ర్యాలీలు మరియు ఎస్సీ మోర్చాల ద్వారా క్లీన్ డ్రైవ్ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం లాంటి చేయాలని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పాటించడం ద్వారా ఆయన రాజ్యాంగ నిర్మాతగా చేసిన కృషిని భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ, బిఆరెస్ పార్టీ బీజేపీ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో రక్తదాన శిబిరం..



జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట పట్టణ పరిధిలో 14 వ వార్డ్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విధ్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి వారి ఆశయ సాధన యువత ముందుకు కొనగలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, 14 వ వార్డు కౌన్సిలర్ శిరీష -రవి , కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# ఇద్దరు కొత్త బౌలర్ల హవా

## ఓటమిలోనూ రాజస్థాన్ రికార్డు

హైదరాబాద్ : ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టు కోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పనిస్థలాల్లో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరని తెలిపారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసే ప్రాంతాల్లో ఆయా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# బుడ్డాయిపల్లిలో మిన్నంటిన అంబేద్కర్ జయంతోత్సవాలు





## దళితబంధు వాహనాలతో భారీ ర్యాలీ

ఆందోల్ : సమాజానికి తిరిగి ఇచ్చేయడం అనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయానికి ఆందోల్ నియోజకవర్గంలోని వటపల్లి మండలం బుడ్డాయిపల్లి గ్రామం వేదికైంది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామ దళితబంధు లబ్ధిదారులు అపూర్వ రీతిలో వేడుకలను నిర్వహించారు. ఆర్థిక స్వావలంబన సాధించిన ఆనందంలో, తమ సొంత నిధులతో గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు. హోరెత్తిన వాహన ర్యాలీ.. దళితబంధు పథకం ద్వారా పొందిన ట్రాక్టర్లు, కార్లు మరియు ఇతర వాహనాలతో లబ్ధిదారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ప్రదర్శన, దళితుల ఆర్థిక ప్రగతికి అద్దం పట్టింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, అంబేద్కర్ స్ఫూర్తి కలిగిన మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ వల్లే ఈ అద్భుత పథకం సాధ్యమైందని, తమ జీవితాల్లో వెలుగులు నిండాయని కొనియాడారు. ముఖ్య అతిథుల సందేశం ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, సైనిక సమత దళ్ అధ్యక్షుడు చెంద్రయ్య, మరియు ఆనంతయ్య హాజరయ్యారు. క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, "అంబేద్కర్ కలలుగన్న ఆర్థిక సమానత్వాన్ని సాధించే దిశగా దళితబంధు ఒక విప్లవాత్మక అడుగు" అని పేర్కొన్నారు. బుడ్డాయిపల్లి దళితులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ హితం కోసం ఖర్చు చేయడం గర్వకారణమని అతిథులు అభినందించారు. అంబేద్కర్ ఆర్థిక దృక్పథం – దళితబంధు అనుసంధానం.. బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం సామాజిక విప్లవకారుడు మాత్రమే కాదు, ఆయన గొప్ప ఆర్థికవేత్త కూడా. దళితుల ఆర్థిక స్వావలంబన గురించి ఆయన ముఖ్యమైన అంశాలను నొక్కి చెప్పారు: ఆర్థిక స్వేచ్ఛే పునాది: రాజకీయ హక్కుల కంటే ఆర్థిక స్వేచ్ఛ ముఖ్యమని అంబేద్కర్ భావించారు. ఆర్థికంగా బలంగా లేనంత వరకు సామాజిక గౌరవం దక్కదని ఆయన హెచ్చరించారు. వ్యాపార రంగంలో భాగస్వామ్యం: దళితులు కేవలం కూలీలుగా, ఉద్యోగులుగానే కాకుండా.. పెట్టుబడిదారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్టేట్ సోషలిజం: కీలక పరిశ్రమలు మరియు భూమిపై ప్రభుత్వ నియంత్రణ ఉండి, అవి బలహీన వర్గాల ఆర్థిక ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని ఆయన ప్రతిపాదించారు. దళితబంధు ఎలా తోడ్పడింది? అంబేద్కర్ ఆశించిన "పారిశ్రామిక వేత్తలుగా దళితులు" అనే లక్ష్యాన్ని దళితబంధు పథకం ఆచరణలోకి తెచ్చింది. పెట్టుబడి సాయం: ఎటువంటి పూచీకత్తు లేకుండా ప్రభుత్వం అందించిన ?10 లక్షల ఆర్థిక సాయం, దళితులను యజమానులుగా మార్చింది. ?ఆర్థిక స్వావలంబన: బుడ్డాయిపల్లి వంటి గ్రామాల్లో లబ్ధిదారులు వాహనాల ద్వారా రవాణా రంగంలో స్థిరపడి, గౌరవప్రదమైన ఆదాయాన్ని పొందుతున్నారు. పే బ్యాక్ టు సొసైటీ: ఆర్థికంగా నిలదొక్కుకున్న దళితులు, తిరిగి సమాజం కోసం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన ఆశయాలకు నిలువెత్తు సాక్ష్యం. "ఉద్యమించు, సమీకరించు, బోధించు" అనే అంబేద్కర్ పిలుపును బుడ్డాయిపల్లి దళితులు ఆర్థిక సాధికారత ద్వారా నిజం చేసి చూపారు. ఈ వేడుక కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, దళిత సమాజం సాధించిన ఆర్థిక విజయానికి ప్రతీక. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాణీ, సీనియర్ నాయకులు మాసాన్ పల్లి నారాయణ,వరం అధ్యక్షుడు వీరారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ దుర్గరెడ్డి, అల్లదుర్గం మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ సర్పంచ్ లు యాదగిరి, ప్రభాకర్ , రాజు, ఆందోల్ పట్టణ అధ్యక్షుడు చేపల వెంకటేశం, కృష్ణ గౌడ్ మాజీ ఎం పి టి సి సదానందం, శంకర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు గుడ్‌బై... కాంగ్రెస్‌కు గ్రీన్ సిగ్నల్

- కాంగ్రెస్లో నూతన సర్పంచుల చేరిక.. ఆహ్వానించిన మంత్రి
- ప్రజాపాలన పనితీరు నచ్చి స్వచ్ఛందంగా నూతన సర్పంచ్లు చేరిక
- బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో వంద మందికి పైగా భారీ చేరికలు



రామగిరి, ఏప్రిల్ 14(ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండల మండలంలోని సెంటేనరీ కాలనీ టౌన్‌లోని ఐఎన్టీయూసీ శ్రీపాద భవనంలో సోమవారం భారీగా చేరికలు జరిగాయి.మంథని మండలం లో మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు నాగేపల్లి సర్పంచ్: కొండవేన దివ్య--సుధాకర్, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొండవేన ప్రభాకర్, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేందర్ వీరితో పాటు మరికొందరు ముఖ్య నాయకులు, కార్యకర్తలు వంద మంది బీఆర్ఎస్ పార్టీ ని వీడి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలను ఆకర్షిస్తోందని ఆయా గ్రామాల్లో ఎన్నో సంవత్సరాలుగా వారు అనుకున్న విధంగా అభివృద్ధి జరగకపోవడంతో, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యం, సంక్షేమం సాధ్యం అని నమ్మి ముందుకు వచ్చిన వీరందరికీ నేను హృదయపూర్వకంగా ఆహ్వానం పలుకుతూ ఈ రోజు నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, గ్రామాల పరంగా కావలసిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి , అలాగే మా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, మా సోదరులందరూ కలిసి ఈ నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ సందర్భంలో మేము చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అనేక మంది రాజకీయాల్లోకి రావాలని ఆలోచిస్తున్న ఈ తరుణంలో, మేము మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశాన్ని ఒకటి తర్వాత ఒకటి అమలు చేసి, తిరిగి ఎన్నికలకు ముందు అన్నింటినీ పూర్తి చేసి మళ్లీ ప్రజల ముందుకు వెళ్తామని అన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ పరంగా వారి ఏమీ అమలు చేయకపోయినా, రెండు సార్లు ప్రభుత్వం లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటూ పథకాలను అమలు చేస్తోందని మేము చెప్పిన ప్రతి మాటపై నిలబెట్టుకునే కార్యక్రమం జరుగుతున్న ఈ సమయంలో, సర్పంచులు కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రజల్లో ఏ విధమైన నమ్మకం పెరుగుతోందో తెలియజేస్తోందని అన్నారు. ఇది ఈ ప్రాంతంలో మాత్రమే కాదు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తున్న మార్పుని కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకంతో ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికీ విజయపూర్వకంగా ఆహ్వానం పలుకుతూ, అభివృద్ధి లక్ష్యంగా మీరు, మేము అందరం కలిసి పని చేయాలని అన్నారు.గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని వారికి మంత్రి సూచించారు.గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పథకాలు, మంత్రి పనితీరు నచ్చి తాము బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో.. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎళ్లే రామ్మూర్తి, ఎరుకల బాబురావు, పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

## గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్14 : బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలెజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..



జమ్మికుంట ఏప్రిల్ 14 (ది క్రైమ్ న్యూస్) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపల్ కౌన్సిలర్లు రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని వారు అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పొందుపర్చిన రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరీ రక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలి రాజ్యాంగం రచించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్, ఏ ఈ వికాస్ డిపిబిఓ దీపిక జేఏవో రాజశేఖర్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ సదానందం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ సీనియర్ అసిస్టెంట్ వాణి శ్రీనివాస్ దళిత సంఘ నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమానహక్కులు కల్పించిన ఘనత బాబా సాహెబ్‌దే

## జయంతి సభలో బిఆర్ఎస్ నేత పద్మాదేవేందర్

మెదక్,ఏప్రిల్14 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




## జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హే తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో. ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



## లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.







## టాక్సిస్ వాయిదా ర్యూమర్స్‌కు చెక్

'టాక్సిక్' కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా మరోసారి వాయిదా పడనుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ వార్తలను టీమ్ ఖండించింది. అనుకున్న షెడ్యూల్ ప్రకారం జూన్ 4నే సినిమా విడుదల అవుతుందని స్పష్టంచేసింది. ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలిపింది. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ ప్రచారం మొదలుపెట్టారు. అమెరికాలో జరుగుతోన్న సినిమాకాన్ కార్యక్రమానికి హాజరుకానున్నారు. 'టాక్సిక్'తో పాటు ఆయన మరో చిత్రం 'రామాయణ' గురించి కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడనున్నారు. దీంతో యశ్ టాక్సిక్ వాయిదా వార్తలకు చెక్ పడింది. ఇందులో అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు.

## హై జవానీతో ఇష్క్ హోనా హై' ఫస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## అనిల్ రావిపూడి సంక్రాంతి సినిమా

### ముందే డిజిటల్ హక్కులు దక్కించుకున్న జి5

టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'హిట్ మిషన్'గా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 2027 సంక్రాంతి బరిలోకి ఈసారి మల్టీస్టారర్ చిత్రంతో దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో వెంకటేష్, కల్యాణ్ రామ్ కలిసి నటించనుండటం విశేషం. ఈ కాంబినేషన్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. హీరోయిన్ల విషయానికి వస్తే, కృతిశెట్టి ఒక కథానాయికగా ఫిక్స్ కాగా, మరో కీలక పాత్ర కోసం కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ సినిమా కాస్టింగ్ మరింత బలంగా మారుతోంది. ఇంకా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ చిత్రం ఓటీటీ మార్కెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జిఇఇ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. అనిల్ రావిపూడి గత చిత్రాలకు ఓటీటీలో వచ్చిన ఆదరణ దృష్ట్యా ఈ డీల్ రికార్డు స్థాయిలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు విశాఖపట్నంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రతి సినిమా స్క్రిప్ట్‌ను వైజాగ్‌లోనే పూర్తి చేసే సెంటిమెంట్ ఉన్న అనిల్ రావిపూడి, ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ హాఫ్‌ను లాక్ చేసినట్లు సమాచారం. త్వరలోనే షూటింగ్ ప్రారంభించి, సంక్రాంతి సీజన్‌లో మరోసారి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటాలని దర్శకుడు ఎ÷-లాన్ చేస్తున్నాడు. ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీ, ఎమోషన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. స్టార్ హీరోల కలయిక, హిట్ డైరెక్టర్ కాంబో, భారీ ఓటీటీ డీల్ అన్నీ కలిసి ఈ సినిమాను ఇప్పటినుంచే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. కాగా, అనీల్ రావిపూడి ఇప్పటి వరకు తెరకెక్కించిన అన్ని చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర భారీ విజయం సాధించిన విషయం తెలిసందే.




Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056